# తెగని బంధం



* రచన: వి. ఆర్. శేఖర్ *

ప్రమీల యూనివర్సిటీలో చదివే అమ్మాయిల అందరికంటే అందంగా, సన్నగా, నాజూగ్గా వుంటుంది. అందుకే ప్రకాష్‌కి ఆమె అంటే చాలా యిష్టం.

ప్రకాష్ యూనివర్సిటి విద్యార్థి సంఘ నాయకుడు. ఆడవాళ్ళని అమితంగా అభిమానించే వ్యక్తి. చదువులోనే కాకుండా, గేమ్సులో, స్పోర్ట్సులో ఫస్టు. అందుకే అతడంటే ప్రమీలకి చాలా యిష్టం.

ఇద్దరూ గాఢంగా ప్రేమించుకున్నారు.

ఒకరి నొకరు విడిచి వుండలేక పోతున్నారు. పెళ్ళికి తొందర పడుతున్నారు. పరీక్షలైన వెంటనే పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.

వీళ్లు కాబోయే భార్య భర్తలని యూనివర్సిటీలో అందరికీ తెలుసు. వీళ్ళ ప్రేమ పెండ్లికి, పెద్దల నుండి, ఎటువంటి ఆటంకం జరగకుండా చూడాలని, పెండ్లికి నాయకత్వం వహించాలని స్టూడెంట్సు అంతా అనుకుంటున్నారు.

ఈ సంగతి ప్రమీల బావ జగ్గారావుకి తెలిసింది. అతడు పచ్చిరక్తం తాగే పరమ దుర్మార్గుడు. ప్రమీల అమ్మకి తమ్ముడు. అతడు చెప్పిందే వేద వాక్కు.

అతడు చెప్పిన దానికల్లా గంగిరెద్దులా తల వూపుతారు ప్రమీల తల్లిదండ్రులు. ఎందుకంటే, ఆ కుటుంబాన్ని పోషించేది వాడే.

జగ్గారావు ప్రమీల కొరకు ఎదురు చూస్తున్నాడు.

ప్రమీల యూనివర్సిటీ నుంచి వచ్చింది.

"చూడు, ఆ ప్రకాష్‌గాడితో షికార్లు కట్టిపెట్టు. లేదా వాడిని నిన్ను చంపి, సున్నం బట్టిలో వడకేస్తా!"

"కాబోయే భర్తతో తిరిగితే తప్పు ఏముంది!" అని అంది ప్రమీల.

ఆమె చెంప పగిలి పోయింది. కళ్ళు తిరిగి క్రింద పడి పోయింది.

• • •

ప్రకాష్ స్వస్థలం ఆ వూరు కాదు; పొరుగూరు. చదువు నిమిత్తం ఆ వూరులో వున్నాడు. హాస్టల్లో వుంటే చదువు సాగదని పట్నం చివర గది తీసుకున్నాడు. యూనివర్సిటీకి ఫస్టు రావాలని అతని ఆశయము. అందుకొరకు బాగా కృషి చేస్తున్నాడు. ప్రకాష్ గది వరండాలో కూర్చొని చదువుకుంటున్నాడు.

జగ్గారావు కొంతమంది రౌడీలతో అక్కడికి వచ్చాడు. వాళ్ళ చేతుల్లో కర్రలున్నాయి.

"ఒరేయ్! నా మరదలను మరిచిపో! లేకుంటే పరలోకానికి పంపిస్తా!"

"అది యీ జన్మలో జరగదు." అన్నాడు ప్రకాష్.

రౌడీలు తమ కర్రలకు పని కల్పించారు. ప్రకాష్ చావు దెబ్బలతో క్రింద పడిపోయాడు. ఆ దుర్మార్గులు పారిపోయారు.

ఎదురింట్లో చదివే ఓ కుర్రోడు వాళ్ళని గుర్తు పట్టాడు. వెంటనే పరుగున వెళ్ళి యూనివర్సిటి హాస్టల్లో చెప్పాడు. స్టూడెంట్సు అంతా తరలి వచ్చారు.

ప్రకాష్ స్పృహ తప్పి పడివున్నాడు. తలమీద పెద్ద గాయము. గాయము లేని చోటు లేదు. రక్తం కారుతున్నది. ఇద్దరు టాక్సీలో హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు. కొందరు పోలీసు స్టేషన్‌కి పరుగు తీశారు. మరికొందరు అమితమైన కోపముతో కర్రలు చేతబట్టుకొని జగ్గారావు కొరకు పరుగు తీశారు.

జగ్గారావు, వాడి మిత్రులు పరారులో వున్నారు.

డాక్టరు - ప్రకాష్ బ్రతికేది నమ్మకం లేదని, అయితే మా ప్రయత్నం మేము చేస్తామని, ఆ పైన దేవుడున్నారని అన్నాడు.

డాక్టరు, నర్సులు చిన్నగా మాట్లాడుకుంటున్నారు. స్టూడెంట్స్‌ని ఎవ్వరినీ లోపలికి రానివ్వటం లేదు. ప్రకాష్ మాట్లాడే స్థితిలో లేడని హెడ్ నర్సు చెప్పింది.

స్టూడెంట్స్ హాస్పిటల్ ఆవరణములో గుమి కూడారు. ఎవ్వరూ హాస్టల్‌కు వెళ్ళలేదు. అందరి ముఖంలో దిగులు చోటు చేసుకుంది.

ఉమెన్స్ హాస్టల్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి పటము ఎదుట కూర్చొని అమ్మాయిలు భజన చేస్తున్నారు. ఐదు మంది క్రిష్టియన్ అబ్బాయిలు చర్చిలో ప్రార్థన చేస్తున్నారు. మగ్గురు ముస్లిమ్ అబ్బాయిలు మసీదులో ప్రార్థన చేస్తున్నారు. అందరూ కోరేది ఒక్కటే - ప్రకాష్ 'బ్రతకాలి' అని.

• • •

ప్రకాష్ చావు దెబ్బలతో హాస్పిటల్లో వున్నట్లు, ఇంతటి దారుణానికి పూనుకున్నది, తన బావ జగ్గారావు అని పనిమనిషి ద్వారా ప్రమీలకి తెలిసింది.

ప్రమీల బయల్దేరుతుండగా, ఆమె తండ్రి చెడా-మడా తిట్టి, రెండు దెబ్బలు కొట్టి గదిలోకి తోసి తాళమేశాడు.

హాస్పిటల్‌కు రావడానికి తల్లిని బ్రతిమాలింది. ప్రయోజనం లేకపోయింది. ఆమెలో దుఃఖము కట్టలు త్రెంచుకుని ప్రవహించింది. వెక్కి-వెక్కి ఏడ్చింది.

కన్నవాళ్ళే కసాయివాళ్ళయ్యేసరికి, ప్రమీల లేత హృదయము తల్లడిల్లింది. తన ప్రకాష్‌ని కాపాడమని, రాత్రి అంతా సృష్టికర్తకు మనసులోనే ప్రార్థన చేసుకుంటూ కాలము గడిపింది.

తెల్లవారింది—

పనిమనిషి కొఱకు ఎదురుచూస్తూ కిటికీ వద్ద నిలబడింది ప్రమీల. ఆమె తల్లిదండ్రులు యింకా నిద్ర లేవలేదు.

తన గదికి వేసిన తాళం వేసినట్లే వుంది.

పనిమనిషి ఆదరా బాదరాగా వచ్చింది.

పిడుగు లాంటి వార్త చెప్పింది.

అంతే ... !

ఆమె కొయ్యబారి పోయింది.

ప్రమీల గుండె ఆగి పోయింది.

పనిమనిషి 'కెవ్వు' మని కేక.... !

ప్రమీల తల్లిదండ్రులు లేచారు. వాడి పట్టి చూశారు.

అప్పుడు దుఃఖ పడసాగారు.

ఈ వార్త బయట ప్రాకింది.

యూనివర్సిటీ అమ్మాయిలు వచ్చారు. ప్రమీల మృతదేహాన్ని యూనివర్సిటీ ఆవరణములోకి తరలించారు.

అంతకుముందే ప్రకాష్ మృతదేహాన్ని అబ్బాయిలు తెచ్చి అక్కడ పెట్టారు. అతని తల్లిదండ్రులు వచ్చారు. గోడు-గోడునా ఏడుస్తున్నారు

యూనివర్సిటీ ఆవరణము కన్నీటి వర్షముతో తడిసి ముద్ద అయింది.

ఆ రోజు పట్నంలో అన్ని కాలేజీలు, హైస్కూళ్ళు మూతలు పడ్డాయి. స్టూడెంట్స్ అశ-మగ పెద్ద సంఖ్యలో వచ్చారు. కాంపస్ కిట-కిట లాడుతుంది. ఇసుక చల్లితే క్రింద పడదు. ప్రతి ఒక స్టూడెంట్ చేతిలో పూలమాల వుంది. (తరువాయి 63 వ పేజీలో)

J.P.M. TEXTILES BHAVANI

కావలెను

మా ఫాక్టరీలో తయారైన జంకాళాలు, మరియు బెడ్‌షీట్లు, పిల్లో-జంకాళాలు, మాలు జంకాళాలు, హాలు జంకాళాలు, డైనింగ్ హాలు జంకాళాలు ప్రసిద్ధి చెందినవి. వాటిని ప్రతివారూ మెచ్చుకుంటున్నారు. వీటికి ప్రతినిధిగా ఉన్నవారు మంచి లాభము పొందుతున్నారు.

ఎల్. ఐ. సి. ఏజంట్లు, రిటైరయిన గవర్నమెంటు పనివారి నుంచి, వారు మంచి లాభం పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నాము.


:తయారుచేయువారు:

J. P. M. Textiles

Post Box No. 60 : : BHAVANI—638 301.

# ఈ తరం కొడుకు

* రచన: శ్రీపి. మాణిక్యం *



క్లాసులో కొచ్చి తన ప్రక్కన కూర్చున్న రాజును ఆశ్చర్యంగా చూస్తూ—

"అప్పుడే వచ్చేశావేం రాజూ? మీ ఫాదర్‌ను మీటవలేదా?" అన్నాడు రమేష్.

"అదంతా చెప్తాను. బయటకు పోయి మాట్లాడుదాం. రా!" అంటూ లాక్కుపోయాడు రమేష్‌ను.

"నువ్వు మా ఫాదర్ వచ్చినట్లు చెప్పావు. నేను బయటకు వెళ్ళాను."

చెప్పడం ప్రారంభించాడు రాజు. వింటున్నాడు రమేష్.

రాజును చూసిన ఆ కన్నతండ్రి హృదయం ఆనందంతో నిండిపోయింది. 'రాజయ్య....నా రాజయ్య పేరుతో పాటే పూర్తిగా మారి పోయాడు. ఆ దర్జా, దర్పం చూస్తుంటే దొరబాబులా ఉన్నాడు.' మనసులో అనుకున్నాడు లచ్చయ్య.

రాజు తండ్రిని చూస్తూనే మండి పడ్డాడు.

"ఇది 'లా' కళాశాల అనుకున్నావా? చెప్పులు కుట్టే షాపనుకున్నావా? ఇక్కడి కెందుకొచ్చావ్?" విసుగ్గా చూశాడు తండ్రివైపు.

రాజు తండ్రి సమ్మాధానం చెప్పేలోగా ఒక ఫ్రెండు పలకరించాడు రాజును.

"హల్లో రాజూ! యిక్కడేం చేస్తున్నావు? ఇతనెవరు?"

కిషోర్ ప్రశ్నకు ఏమని సమాధానం చెప్పాలి? 'మా ఫాదరన్నానంటే, ఈ కంట్రీ బ్రూట్ నీకు ఫాదరా?' అని నవ్వుతాడు అసలే ఈ కిషోర్‌గాడు.

"ఏమి టాలోచిస్తున్నావ్ రాజూ!" ఆ అడగడంలో తన ప్రశ్నకు సమాధానం చెప్పనేలేదు అన్నట్లుంది.

"అబ్బే—ఏం లేదు. ఇతను మా సర్వెంటు." ఛటుక్కున చెప్పేసి, 'హమ్మయ్య' అనుకున్నాడు రాజు.

"బ్రతికించావ్. ఈ కంట్రీ బ్రూట్ మీ బంధువేమో అనుకున్నాను. వస్తాను." చకచకా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు కిషోర్.

"బాబూ! సరివెంటు అంటే ఏమిటి?" తన కొడుకు తెలివి తేటలకు మురిసిపోతూ అడిగాడు లచ్చయ్య.

"సర్వెంటు అంటే నౌకరు అని అర్థం." చెప్పాడు రాజు.

"అర్థమయింది బాబూ! ఇందాక నేనెందు కొచ్చానో చెప్పమని అడిగావు కదూ! ఫీజు కట్టాల అర్జంటుగా డబ్బు పంపమని ఉత్తరం రాసినావు. నాయుడుబాబు కాళ్ళట్టుకొని ఆ పాకమీద అప్పోడినాను. నువ్వు ఉత్తరం రాసి వారం రోజులయిపోయినాది అని డబ్బులేక ఎంత యిబ్బంది పడుతున్నావో అని నేనే బండెక్కినాను. మీ

(60-వ పేజీ తరువాయి)

రెండు శవాలకు నీళ్ళు పోశారు. కొత్త బట్టలతో అలంకరించారు. తల దువ్వారు. అత్తరు-సెంటు పూశారు. పూల మాలేశారు. ఫొటోలు తీశారు. ఇద్దరినీ ఒకే పాడి మీద పడుకో బెట్టారు. చివరి సారిగా అందరూ ఏడ్చి కన్నీళ్ళు తుడుచుకున్నారు.

కరెక్టుగా మధ్యాహ్నం రెండు గంటలకు, జిల్లా విద్యార్థి సంఘ నాయకుని నాయకత్వము క్రింద, పట్నంలో అన్ని కాలేజీలకు చెందిన విద్యార్థి సంఘ నాయకులు ఎనిమిది మంది పాడి నెత్తారు. పాడి నెత్తిన వాళ్ళలో స్థానిక మహిళా కళాశాల నాయకురాలుకూడ వుంది.

కదిలింది విద్యార్థి సంఘం.

మంగళ వాయిద్యాలు మారు మ్రోగుతుంటే, టపాకాయలు ప్రేలుతుంటే, దారి పొడుగునా పాడి మీద పూల వర్షము కురుస్తూనే వుంది. దారి పొడుగునా జనము బారులు తీరి నిలబడి తడి కళ్ళతో చూస్తున్నారు.